# Official Spokesperson's response to media queries on false allegations made by Pakistan’s Foreign Minister

August 13, 2021

# పాకిస్థాన్ విదేశాంగ మంత్రి చేసిన తప్పుడు ఆరోపణలపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఆగస్ట్ 13, 2021

**పాకిస్థాన్ విదేశాంగ మంత్రి చేసిన తప్పుడు ఆరోపణలపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“దాసూలో చోటుచేసుకున్న సంఘటనపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి అసంబద్ధమైన వ్యాఖ్యలు చేసిన విషయం మా దృష్టికి వచ్చింది.

ప్రాంతీయ అనిశ్చితికి కేంద్ర స్థానంగా అలాగే నిషేధిత ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉన్న పాకిస్థాన్, ఈ అంశాల నుంచి అంతర్జాతీయంగా దృష్టిని మరల్చడంలో భాగంగా, భారత్‌పై ద్వేషాన్ని వెళ్లగక్కడానికి చేసిన మరో ప్రయత్నమే ఇది.

ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ వ్యవహార శైలిపై పక్కా ఆధారాలతోనే, అంతర్జాతీయ సమాజం భాగస్వామ్యంతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రపంచ ప్రయత్నాల్లో భారత్ ముందుంది. పాకిస్థాన్ ఇటువంటి నిరాశాపూరిత ప్రయత్నాల ద్వారా చెబుతున్న అవాస్తవాలను, పనిగట్టుకొని చేస్తున్న ప్రచార ప్రయత్నాలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు”

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 13, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.